MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 26-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## ౯ ఎకరాల భూమి గోల్‌మాల్!..

# అధికారులపై వేటు!

**రికార్డులు మార్చి.. రైతుకు తెలియకుండానే రిజిస్ట్రేషన్?**

**సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు సస్పెండ్.. తహసీల్దార్ హరికృష్ణకు షోకాజ్**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో భూ రికార్డుల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. రైతుకు తెలియకుండా సుమారు 9 ఎకరాల భూమిని ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై జిల్లా అధికారులు కొరడా ఝుళిపించారు. ఈ వ్యవహారంలో గుండాల మండల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావును సస్పెండ్ చేయగా.. తహసీల్దార్ హరికృష్ణకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

మిగతా 2లో

**"ఇంకెంత మంది పాత్ర?"**

సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్, తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసుతో వ్యవహారం ముగిసిందా? లేక ఈ భూ వ్యవహారంలో ఇంకెంత మంది పాత్ర ఉంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సర్వే నంబర్లు, పహాణీల మార్పుల వెనుక ఎవరి హస్తం ఉంది? రిజిస్ట్రేషన్‌కు అనుమతులు ఎలా వచ్చాయి? రూ.30 లక్షల లంచం ఆరోపణల్లో వాస్తవమెంత? అన్నది పూర్తి స్థాయి విచారణలో తేలాల్సి ఉంది.

## రావిర్యాలలో 'భూ' మాయాజాలం....!

# కొంగర ఖుర్దు -ఏ లో రోజు రోజుకు ముదురుతున్న 'భూ' వివాదం...!

- ఈ భూమి మదంటూ..మదని ఒకరిపై ఒకరు విమర్శల పర్వం....!
- ఓ ఆర్ సి లు,పాపాణీలు ట్యాంపరింగ్ చేవారంటూ ముగ్గురు రైతుల ఆవేదన
- ఫోర్జరీ ఓ ఆర్ సి లు ,పాపానిలు,నకిలీ పత్రాలతో రైతులపై దౌర్జన్యం...
- మా భూమిని కాపాడండి ...అంటూ.. అధికారులకు విజ్ఞప్తి
- భు రికార్డులను మయం చేస్తున్నారంటూ... ముగ్గురు రైతుల ఆవేదన...
- న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని, అధికారులను రైతుల వేడుకోలు
- కోంగరకుర్దు ఏ లో 6.15 ఎకరాల భూమి మదంటూ - పత్రాలు చూపిస్తూ బాధితుల ఆవేదన
- ఈ భూ వివాదంలో అసలైనరైతు కు న్యాయం జరిగేనా...?




మహేశ్వరం మండలం రావిర్యాల, కొంగరఖుర్దు-ఏ గ్రామ పరిధిలో 6 ఎకరాల 15 గుంటల భూమి వివాదం రోజురోజుకూ ముదురుతోంది. ఈ భూమి మాదంటే మాదంటూ ఇరువర్గాల మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది.ఫోర్జరీ ఓ ఆర్ సి లు, పహాణీలు, నకిలీ పత్రాలతో తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ బాధిత రైతులు రామిడి రాంరెడ్డి, పన్నాల యాదిరెడ్డి, అచ్చిన మల్లేష్ లు మీడియా ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):

మిగతా 2లో



## కాకతీయుల శిల్పకళా వైభవం.. ప్రకృతి వర్ణశోభకు నిలయంగా ములుగు జిల్లా

- విశ్వవేదికపై విరాజిల్లుతున్న ప్రపంచ వారసత్వ రామప్ప దేవాలయం
- చారిత్రక, ప్రకృతి సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

6లో

# రావిర్యాలలో ‘భూ’ మాయాజాలం....!
# కొంగర ఖుర్దు –ఏ లో
# రోజు రోజుకు ముదురుతున్న ‘భూ’వివాదం...!





సర్వే నంబర్లు 193, 194, 195 లలోని 6.15 ఎకరాల భూమికి సంబంధించి తమ వద్ద 07-11-1977 నాటి ఒరిజినల్ బాండ్ పేపర్, పట్టాదారు పాస్ బుక్ లు, టైటిల్ డీడ్ లు ఉన్నాయని వారు విలేకరుల సమావేశంలో పత్రాలను చూపిస్తూ తెలిపారు. బాధితులు మాట్లాడుతూ... “ఈ భూమి మా తాతల కాలం నుండి మా అనుభవంలోనే ఉంది. మా దగ్గర 48 ఏళ్ల నాటి లీగల్ పత్రాలన్నీ ఉన్నాయి. కానీ కొందరు వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి, భూ రికార్డులను మాయం చేసి మా భూమిని లాక్కోవాలని చూస్తున్నారు. మాపై దౌర్జన్యానికి దిగుతున్నారు.” ఏం ఆర్ ఓ ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవడం లేదు. మా భూమిని కాపాడండి. రెవెన్యూ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పాత రికార్డులను, ప్రస్తుత రికార్డులను పరిశీలించి అసలైన రైతులకు న్యాయం చేయాలి” అని వేడుకున్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన కరాటే వేణుకు మంత్రి పొంగులేటి అభినందనలు

### క్రీడా రంగంలో ఖమ్మం ఖ్యాతిని పెంచుతున్న వేణు సేవలు అభినందనీయం, మంత్రి పొంగులేటి.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం పట్టణానికి చెందిన సుమన్ షూటర్స్ అకాడమీ ఇండియా ఉపాధ్యక్షులు, కరాటే క్రీడాకారుడు కరాటే వేణు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఏప్రిల్ 26న నిర్వహించిన, ప్రతిష్టాత్మక కరాటే కార్యక్రమంలో సుమారు 2,000 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా నిర్వహించిన, ఈ కార్యక్రమంలో ఖమ్మం నుంచి పాల్గొన్న కరాటే వేణు తన ప్రతిభను చాటుకుని గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామిగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కరాటే వంటి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని, కరాటే వేణు సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంపొందిస్తూ, మరింత మంది క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేణు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భారీ సంఖ్యలో కరాటే క్రీడాకారులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం క్రీడా రంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఖమ్మం నుంచి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించిన కరాటే వేణును పలువురు క్రీడాభిమానులు అభినందించారు. క్రీడా రంగంలో ఖమ్మం ఖ్యాతిని మరింత పెంచేలా కరాటే వేణు చేస్తున్న కృషి అభినందనీయమని ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, దుర్గాబాయి, వట్టికొమ్మ శ్రీనివాసరెడ్డి, మందడపు నాగేశ్వరరావు, మొగిలిచర్ల సైదులు, కొప్పెర ఉపేందర్, విఘ్లా, ప్రసాద్ ఎయిర్టెల్ నరసరావు తదితరులు పేర్కొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, కరాటే వేణు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



# 9 ఎకరాల భూమి గోల్‌మాల్!..
# అధికారులపై వేటు!

నూనెగూడెం గ్రామానికి చెందిన భూమికి సంబంధించిన సర్వే నంబర్లను తొలగించడం, రికార్డుల్లో మార్పులు చేయడం, మూడు రకాల పహాణీలను మార్చడం ద్వారా భూమి రిజిస్ట్రేషన్ జరిగిందనే ఆరోపణలు అధికారుల దృష్టికి వెళ్లాయి. ఈ వ్యవహారం వెనుక అసలు ఏం జరిగింది? రికార్డులను ఎవరి ఆదేశాలతో మార్చారు? అనే ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

**“కిందిస్థాయి సిబ్బందిపై ఒత్తిడి”?**

భూ రికార్డుల మార్పుల సమయంలో కిందిస్థాయి ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి సంతకాలు చేయించారని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల ఒత్తిడితోనే సిబ్బంది పత్రాలపై సంతకాలు చేశారన్న ఆరోపణలు కూడా విచారణలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

**“రూ.30 లక్షల లంచం ఆరోపణలు!”**

ఈ వ్యవహారంలో రూ.30 లక్షలు లంచంగా చేతులు మారాయనే ఆరోపణలు మరింత సంచలనం రేపుతున్నాయి. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. లంచం ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిగితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**“బ్లాక్‌లిస్టులో భూమి.. అధికారులపై చర్యలు”**

వివాదాస్పదంగా మారిన భూమి రిజిస్ట్రేషన్‌ను అధికారులు బ్లాక్‌లిస్టులో పెట్టినట్లు సమాచారం. భూ రికార్డుల వ్యవహారంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలకు శ్రీకారం చుట్టారు.

# అజిలాపూర్ హనుమాన్ దేవాలయ అభివృద్ధికి సహకారం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అజిలాపూర్ గ్రామంలో పర్యటించారు. గ్రామస్తుల కోరిక మేరకు స్థానిక హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అలాగే అజిలాపూర్ గ్రామ అభివృద్ధికి, ప్రజల అవసరాలు మరియు కోరికలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సల్వాది అంజయ్య, మాజీ సర్పంచ్ సల్వాది జంగయ్య, వార్డు సభ్యులు కేశమోని నిర్మల, సైదులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పల్స మల్లయ్య, గ్రామ సీనియర్ నాయకులు కేశమోని శ్రీను, ఆనందం, సత్తయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

**ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో, నిర్మించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి సెప్టెంబర్ 25 క్రైమ్ మిర్రర్:** శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని రాంనగర్ కాలనీలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు, దోమల వ్యాప్తికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి, డెంగ్యూ నివారణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల పట్టణంలో డెంగ్యూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రజలు తమ ఇళ్లలోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ పాత్రలు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ప్రతి ఒక్కరికి పరీక్షలు చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని కేవలం నామమాత్రంగా కాకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, దోమల నివారణ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రజల భాగస్వామ్యంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన**

అనంతరం వనపర్తి పట్టణంలోని నాలుగో వార్డులో నిర్మాణంలో ఉన్న కురుమమ్మ, ఎల్లమ్మ అనే లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో పరిశీలించి, నిర్మాణంలో పాటిస్తున్న పద్ధతులు, పనుల నాణ్యత, లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అందుతున్న బిల్లుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు లబ్ధిదారులకు సకాలంలో అందుతున్నాయా లేదా అనే విషయంపై ఆరా తీశారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని



అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, నిర్మాణ పనులను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని, అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం కోసం అధిక వడ్డీలకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు తీసుకోకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ఆర్థిక సహాయం కోసం స్వయం సహాయక సంఘాల (వాన+) ద్వారా రుణాలు పొందేలా లబ్ధిదారులకు సహకరించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం మధ్యలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా లబ్ధిదారులు అప్పుల భారంలో కూరుకుపోకుండా, వారికి అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందేందుకు అవసరమైన ప్రక్రియను సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా పునాదులు (బేస్‌మెంట్లు) అవసరానికి మించి ఎక్కువ ఎత్తులో నిర్మించకుండా లబ్ధిదారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత నిర్మాణ ప్రమాణాలకు అనుగుణంగానే ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చూడాలని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విఠోభా, కౌన్సిలర్లు పరశురాం, శరవంద, స్థానికులు సూగురు రాములు,విలేకరి లక్ష్మణ్. మన్యంకొండ. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలో సత్తా చాటిన అక్షర

**నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని 5వ వార్డులో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. 11 రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నేతాజీ యువజన సంఘం గౌరవాధ్యక్షులు గుండెబోయిన సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో కొమిడాల అక్షర ప్రథమ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమెకు బుస్సా శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందజేశారు. విజేతను నిర్వాహకులు, స్థానికులు అభినందించారు. అనంతరం గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ 5వ వార్డులో ప్రతి ఏటా గణపతి ఉత్సవాలను ఐక్యతతో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఇలాంటి ముగ్గుల పోటీల వల్ల మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసి సాంస్కృతిక స్ఫూర్తిని పెంచడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సరిత డాక్టర్ కలకు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అండ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** పేదరికాన్ని అధిగమించి ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థిని గుద్దేటి సరితకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓట సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు. చిన్నతనంలోనే తండ్రి శేఖర్‌ను కోల్పోయిన సరితకు తల్లి అలివేలు దినసరి కూలీగా పనిచేస్తూ చదివిస్తున్నారు. ఎంబీబీఎస్‌లో సీటు సాధించినప్పటికీ ఫీజులు, వసతి, పుస్తకాలు తదితర ఖర్చులు కుటుంబానికి భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న రాఘవేందర్‌రెడ్డి స్పందించి శుక్రవారం చెక్కు రూపంలో రూ.1 లక్ష అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని, సరిత వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి పేద ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఆమె లక్ష్యాన్ని చేరుకునే వరకు తన సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన రాఘవేందర్‌రెడ్డికి సరిత, ఆమె తల్లి అలివేలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య విద్యను పూర్తి చేసి పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని సరిత పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రామచంద్రయ్య, పంతుల నాయక్, శ్రీరాములు, నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పోలే వెంకటేష్, కృష్ణ, అల్లాజీ, రామాంజనేయులు, శ్రీను నాయక్, చంద్రశేఖర్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తలకొండపల్లిలో ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**అంత్యోదయ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలు సమాజానికి ఆదర్శం**

**తలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు నీలకంఠ పాండు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** భారతీయ జనతా పార్టీ తలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'అంత్యోదయ', 'ఏకాత్మ మానవతావాదం' సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకు కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని అన్నారు. దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెరుమాళ్ల రాజు, మాజీ ఉపసర్పంచ్, బీజేవైఎం నాయకులు పద్మ అనిల్ ముదిరాజ్, బండి యాదయ్య, బొల్లా శ్రీను, సిద్దయ్య, డాక్టర్ ప్రసాద్, తిరుమని గణేష్ గౌడ్, ఈసరి బాలకృష్ణ, కటుమల విజయ్ కుమార్, ఇస్లావత్ వెంకటేష్ నాయక్, కృష్ణ, మహేందర్, సురేష్, పరమేష్, రాము, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ జలధారతో తాగునీటి ట్యాంకుల శుభ్రత

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన "స్వచ్ఛ జలధార" కార్యక్రమం రెండో విడతలో భాగంగా శుక్రవారం వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామంలో తాగునీటి నిల్వ ట్యాంకులను శుభ్రపరిచారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక యంత్రాల సహాయంతో ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి పరిశుభ్రపరిచారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో దశలవారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మినోనిపల్లి సర్పంచ్ మూడవత్ శారద హరికిషన్, డిప్యూటీ సర్పంచ్, ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు, వార్డు సభ్యులు,



యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. పరిశుభ్రమైన తాగునీరు.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది" అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# నకిరేకల్ అభివృద్ధిపై ఎమ్మెల్యే వేముల వీరేశం కీలక సమీక్ష

### పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్ని శాఖల అధికారులతో నియోజకవర్గ స్థాయి సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్య, వైద్యం, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయం, పోలీస్ తదితర శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి చెరువులు, కాలువల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించి కొత్త రహదారుల నిర్మాణం, మంజూరైన రోడ్ల పనులను త్వరగా ప్రారంభించాలని, మరమ్మతులు అవసరమైన రహదారులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన పేదలకు రెండో విడతలో ఇళ్ల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని, నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా



పూర్తి చేయాలని సూచించారు. విద్య, వైద్యానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచి నాణ్యమైన సేవలు అందించాలని, రెవెన్యూ, వ్యవసాయం, విద్యుత్ శాఖలకు సంబంధించి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ ఆర్డిఓ అశోక్ రెడ్డి చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ నకరికల్ మున్సిపల్ చైర్మన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిలో దగ్గరగా విత్తే విధానం పై రైతులకు శిక్షణా కార్యక్రమం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కపాస్ కాంతి (మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ) కార్యక్రమంలో భాగంగా కొరటికల్ గ్రామ రైతులకు పత్తి దగ్గరగా విత్తే విధానంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ పత్తిలో సరైన మొక్కల సాంద్రత ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. సాంప్రదాయ పద్ధతిలో అధిక



దూరంతో మొక్కలు నాటడం కంటే, దగ్గరగా విత్తినప్పుడు ఎకరానికి సుమారు15000 మొక్కలు ఉండేలా సాగు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఈ పద్ధతుల్లో సాగు చేసినప్పుడు పంటకాలం తగ్గి రెండవ పంట వేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. పత్తిలో కలుపు యాజమాన్యం కూడా అధిక దిగుబడులకు అత్యంత కీలకమని, పంట తొలి 30 రోజుల పాటు కలుపు లేకుండా ఉంచడం ద్వారా మొక్కల పెరుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. గుంటక/దంతి ద్వారా అంతరకృషి చేయడంతో పాటు అవసరాన్ని బట్టి కలుపు మందులు మరియు కూలీల ద్వారా కలుపు తీయడం వంటి పద్ధతులను సమన్వయంతో చేపట్టడం సమగ్ర కలుపు యాజమాన్య విధానంగా ఉపయోగపడుతుందని వివరించారు. కలుపు మొక్కలు 2--4 ఆకుల దశలో, పంట విత్తిన 20--25 రోజుల తర్వాత అవసరాన్ని బట్టి పైరిథియోబాక్ సోడియం ం క్విజాలోఫాప్ బ్యూటైల్ కలయిక కలుపు మందును పంటకు అనువైన మోతాదులో వినియోగించడం ద్వారా పంటలోని కలుపు మొక్కలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని సూచించారు. నేల సారాన్ని పెంపొందించేందుకు ఎకరానికి 2 మెట్రిక్ టన్నుల పశువుల ఎరువును నేలలో కలపడం ద్వారా నేలలో సేంద్రీయ కార్బన్ పెరిగి, నేల సారవంతతను కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే ఎరువులను ఒకేసారి కాకుండా విడతల వారీగా, ముఖ్యంగా యూరియా మరియు పొటాష్‌ను 20, 40, 60 మరియు 80 రోజుల దశల్లో పంట అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా పోషకాల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చని వివరించారు. పత్తి పంటలో చీడపీడలు మరియు తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు నిరంతర పంట పరిశీలన, చీడపీడలు--తెగుళ్ల నిఘా ఎంతో ముఖ్యమని రైతులకు సూచించారు. అనంతరం క్లోజర్ స్పేసింగ్ విధానంలో సాగుచేసిన రైతుల క్షేత్రాలను సందర్శించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో కేవికె కంపాసాగర్ ప్రధాన శాస్త్రవేత్త డా. అనిల్ కుమార్ గారు, మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ, కొరటికల్ గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య ,ఉప సర్పంచ్ మందుల అంజయ్య,కొరటికల్ వ్యవసాయ విస్తరణ అధికారి టి.వెంకటేష్ ,వార్డ్ మెంబర్స్ యాదయ్య, దేవకమ్మ గ్రామ రైతులు పాల్గొన్నారు.



**వరుసగా రెండోసారి రూ.65 వేలతో లడ్డూ కైవసం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(వెల్దండ):** వినాయక చవితి సందర్భంగా శ్రీరామ గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది. ఈ వేలంపాటలో రేవల్లి దర్గయ్య వరుసగా రెండోసారి లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. ఈసారి నిర్వహించిన వేలంపాటలో లడ్డూ ప్రసాదం రూ.65 వేల ధర పలికింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ హాజరై లడ్డూ ప్రసాదాన్ని రేవల్లి దర్గయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు గ్రామంలో భక్తి, ఐక్యతను పెంపొందించేలా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, శ్రీరామ గణేష్ యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.ద


# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా వెల్దండ మండల కేంద్రానికి చెందిన కదమంచి సత్యమ్మకు మంజూరైన ఇంటి నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని తెలిపారు. సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరిగౌడ్, వార్డు సభ్యులు పిల్లి దేవేందర్, పసునోజు వాణి--పురుషోత్తం, మారేపల్లి మంజుల--శ్రీను, నాయకులు క్యాసరపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, ఎండీ రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతిరెడ్డి, ఎండీ హమీద్, పుట్ట యాదయ్య, తుంగ శ్రీను, మట్ట మల్లేష్, సాంబ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి కన్వీనర్‌గా నాగిళ్ల జగన్

**రవీంద్రభారతిలో సెప్టెంబర్ 26న 131వ వర్ధంతి కార్యక్రమం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** వీరవనిత చాకలి ఐలమ్మ 131వ వర్ధంతి కార్యక్రమానికి ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్ నాగిళ్ల జగన్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. సెప్టెంబర్ 26న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తనను కన్వీనర్‌గా నియమించినందుకు రజక అభివృద్ధి సంస్థకు నాగిళ్ల జగన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రజక సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# జీకే రెడ్డి కాలనీలో అండర్ డ్రైనేజీ పనుల పరిశీలన

**పనుల నాణ్యతపై సర్పంచ్ భిక్షపతి ప్రత్యేక దృష్టి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలంలోని జీకే రెడ్డి కాలనీలో కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ పనులను శుక్రవారం కడ్తాల్ సర్పంచ్ భిక్షపతి పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు, మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా సక్రమంగా పారేలా అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పనులు జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించిన సర్పంచ్ భిక్షపతి, డ్రైనేజీ పైపుల ఏర్పాటు, కాలువల నిర్మాణం తదితర పనుల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ భిక్షపతి పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, డ్రైనేజీ, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అండర్ డ్రైనేజీ పనులు పూర్తయిన అనంతరం కాలనీ ప్రజలకు మురుగునీటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి, కడ్తాల్ మండల సేవాలాల్ సేన అధ్యక్షుడు రమేష్ నాయక్ తదితరులు పాల్గొని పనులను పరిశీలించారు.



# కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

- సూరారం రైతు వేదికలో 15 రోజుల పాటు ఉచిత కుట్టు శిక్షణ
- శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాల అందజేత
- మహిళలు స్వయం ఉపాధి పొందాలన్నదే మంత్రి శ్రీధర్‌బాబు లక్ష్యం
- మంత్రి శ్రీధర్‌బాబుకు మహిళల కృతజ్ఞతలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం సూరారం గ్రామంలో విజయవంతంగా పూర్తయింది. ప్రభుత్వ సంస్థ ఆర్‌ఎపీ, ప్రైవేటు సంస్థ ఏలీప్ సంయుక్త ఆధ్వర్యంలో సూరారం రైతు వేదికలో 15 రోజుల పాటు మహిళలకు కుట్టు శిక్షణ అందించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం సూరారం గ్రామపంచాయతీలో ధ్రువపత్రాలను అందజేశారు.



**మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సాహం..**

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చారని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచితంగా శిక్షణ అందించడం ద్వారా వారు ఇంటి వద్దనే కుట్టు పనులు చేసుకుంటూ ఆదాయం పొందే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

**శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలు**

సూరారం రైతు వేదికలో నిర్వహించిన 15 రోజుల శిక్షణలో మహిళలకు కుట్టు మిషన్ వినియోగం, దుస్తుల తయారీతో పాటు స్వయం ఉపాధికి అవసరమైన పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సూరారం గ్రామపంచాయతీ సర్పంచ్ మేకల శంకరమ్మ ఆధ్వర్యంలో ధ్రువపత్రాలను అందజేశారు. ధ్రువపత్రాలు అందుకున్న మహిళలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**శిక్షణతో కొత్త అవకాశాలు..**

కుట్టు శిక్షణ ద్వారా మహిళలు తమకు తెలిసిన నైపుణ్యాన్ని ఉపాధి మార్గంగా మార్చుకునే అవకాశం ఏర్పడిందని పలువురు పేర్కొన్నారు. శిక్షణతో పాటు ధ్రువపత్రాలు అందుకోవడం భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల శంకరమ్మ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మడక ప్రతాప్ రెడ్డి, వార్డు సభ్యుడు నాగుల అశోక్‌రెడ్డి, ఎంఎస్ఎంఈ ప్రతినిధి తెప్ప రజిత, మాజీ ఎంఎస్ కార్యదర్శి మందోట గంగమ్మ, శిక్షణ పొందిన మహిళ నజ్మా, బీఎల్ఓ సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోషణ మాసంలో భాగంగా ప్రారంభ బాల్య సంరక్షణ మరియు అభ్యసనలో సమాజ భాగస్వామ్యం ఆలనా పాలన వీడియోలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల అర్బన్ టు సెక్టార్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా ప్రారంభ బాల్య సంరక్షణ మరియు అభ్యసనలో సమాజ భాగస్వామ్యం ప్రధానంగా బొమ్మలు పుస్తకాలు వార్డుల నుంచి తగిన బొమ్మలు పుస్తకాలను విరాళంగా సేకరించేందుకు ఈ సమావేశం నిర్వహించి దీనిలో భాగంగా బాల్య సంరక్షణపై అవగాహన కార్యక్రమము నిర్వహించి శిశు సంరక్షణ పద్ధతులు ప్రారంభ బాల్య సంరక్షణ నవజాత శిశు సంరక్షణ తల్లిపాలు మరియు శిశువుల పరస్పర సంబంధాలపై అవగాహన కలిగిస్తూ నవజాత శిశువు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆలనా పాలన వీడియోల ద్వారా తల్లులకు చూపించి చర్చించడం జరిగినది శిశు సంరక్షణ ప్రారంభ బాల్య సంరక్షణ వీడియోలను చూపించి తల్లులకు పిల్లల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలు పిల్లలు ఏ సమయంలో ఏం చేయాలో వీడియోల ద్వారా పిల్లలకు సంబంధించి ఆలనా పాలన ద్వారా మీరు చూసి పిల్లల సంరక్షణపై అవగాహన పెంచుకొనవలెనని తల్లులకు వివరించనైనది ముఖ్యంగా రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు పప్పు దినుసులు అంగన్వాడికి కేంద్రంలో ఇచ్చే ఒకపూట సంపూర్ణ భోజనము రోజు ఆహారంలో తీసుకొనవలెనని తల్లులకు అవగాహన కలిగించనైనది తల్లులు పిల్లలు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు మూడు నుంచి ఆరు సంవత్సరాలు పిల్లల తల్లులు కార్యక్రమానికి హాజరై అలనా పాలన వీడియోలను వీక్షించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత అంగన్వాడీ టీచర్లు ఖాలేదా రిజ్వాన బేగం తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగినది.




# సమాచార హక్కు రక్షణ చట్టం -2005 జిల్లా అధ్యక్షునిగా మూడవసారి ఎన్నికైన దబ్బటి శేఖర్

**క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన దబ్బటి శేఖర్ సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికైన సందర్భంగా పత్రికా ప్రకటన లో తెలియజేస్తూ గత ఆరు సంవత్సరాలుగా ఆర్టిఐ కార్యకర్తగా , సామాజిక కార్యకర్త నేను చేసిన సేవలను గుర్తించి మూడోసారిగా జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వారిదిగా పనిచేస్తున్నానని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తానని జిల్లా ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.





## హైదరాబాద్ లో ఐఆర్ఈసీ 2026 సదస్సు ప్రారంభం....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** హైటెక్స్ లో ఇంటర్నేషనల్ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ (×=జుజ) 2026 ఘనంగా ప్రారంభమైంది. భారత్ లో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సు 27వ తేదీ వరకు జరగనుంది.35 దేశాల నుంచి 2000 మంది ప్రతినిధులు, 75 మంది అంతర్జాతీయ వక్తలు హాజరయ్యారు. అమెరికా నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ (చీూ=) అధ్యక్షుడు కెవిన్ బ్రౌన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.చీూ=-ఱఅఆఱఖ హైదరాబాద్ రియల్టర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో ూ×, ప్రాప్‌టెక్, పెట్టుబడులు, సుస్థిర అభివృద్ధిపై చర్చలు జరగనున్నాయి.

## మాదాపూర్ శిల్పారామంలో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్' ప్రారంభం.....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** మాదాపూర్ శిల్పారామంలో పది రోజుల పాటు జరిగే "గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, భారత ప్రభుత్వం శ్రీమతి అమ్రిత రాజ్, స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం జి. కిషన్ రావు ఐఏఎస్, ఇండెక్స్-సి మేనేజర్ స్నేహాల్ మఖ్వాన మరియు గుజరాత్ నుండి విచ్చేసిన హస్తకళాకారులు పాల్గొన్నారు.ఈ ఉత్సవ్ లో అద్దాల డ్రెస్ మెటీరియల్స్, బ్లౌజులు, పటోలా చీరలు, పప్పెట్ బొమ్మలు, తోలు ఉత్పత్తులు, నైల్ పెయింటింగ్, అజ్రాక్ చీరలు, బంధిని చీరలు, అద్దాల గొడుగులు, ఆర్టిఫిషియల్ జ్యువెలరీ వంటి ఎన్నో చేనేత, హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీమతి సంధ్య కార్తీక్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. శివాష్టకం, కృష్ణం కలయ సఖి, కామాక్షి, గజవదన, జగదోద్ధారణ, మరకత, జయ జయ దుర్గే అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.





# కాకతీయుల శిల్పకళా వైభవం.. ప్రకృతి వర్ణశోభకు నిలయంగా ములుగు జిల్లా

**విశ్వవేదికపై విరాజిల్లుతున్న ప్రపంచ వారసత్వ రామప్ప దేవాలయం**

**చారిత్రక, ప్రకృతి సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**వెంకటాపూర్ (రామప్ప ), క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 25:** కాకతీయుల శిల్పకళా వైభవం, పచ్చని అడవులు, సెలయేళ్లు, జలపాతాలు, గుట్టలు, వాగులతో ప్రకృతి వర్ణశోభకు ములుగు జిల్లా నిలయంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం వెంకటాపూర్ మండలం పాలంపేట ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఆవరణలో వరల్డ్ టూరిజం డే--2026ను పురస్కరించుకొని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన హెరిటేజ్ వాక్స్, తెలంగాణ దర్శిని, కాంపిటీషన్స్, కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. గొల్లల గుడి నుంచి రామప్ప దేవాలయం వరకు నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు. 2026 వరల్డ్ టూరిజం డేను "డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం" అనే థీమ్‌తో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు, విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పౌర సంబంధాల శాఖ సంస్కృతిక కళాసారధి కళాకారుల బృందం గేయాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ 13వ శతాబ్దంలో నిర్మితమైన రామప్ప దేవాలయం కాకతీయుల కళా సంపదకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శతాబ్దాలుగా తరతరాలకు అందుతున్న ఈ అపురూప వారసత్వ సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన ములుగు జిల్లాలో పచ్చని అడవులు, అందమైన చెట్లు, గుట్టలు, సెలయేళ్లు, వాగులు, వన్యప్రాణులతో అపారమైన ప్రకృతి సంపద ఉందన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు. చారిత్రక కట్టడాలు, ప్రకృతి సంపదను పూర్వీకులు అందించిన వారసత్వంగానే కాకుండా భావితరాలకు తిరిగి అందించాల్సిన విలువైన ఆస్తిగా భావించాలని మంత్రి సూచించారు. పర్యావరణం, చరిత్ర పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. పర్యాటక రంగంలో ములుగు జిల్లాకు పురస్కారం లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కాంపిటీషన్స్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చల్వాయి టీజీఎంఎస్‌కు చెందిన డి. శ్రీజ బృందం ప్రథమ బహుమతి, దేవగిరిపట్నం తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాలకు చెందిన ఆర్. శ్రీవల్లి ద్వితీయ బహుమతి, గోవిందరావుపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్. మనస్విని, ఎ. శ్రుతి, ఎం. పావలి తృతీయ బహుమతి అందుకున్నారు. మరో విభాగంలో గోవిందరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.డి. యాస్మిన్ విజేతగా, మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కె. దిలీప్ రన్నరప్‌గా నిలిచారు. తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన రంజిత్, రుత్విక్ ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, టూరిజం నోడల్ అధికారి ధర్మ నాయక్, స్థానిక సర్పంచ్ రాజు, అసిస్టెంట్ టూరిజం ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అశోక్, మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఆలయ ఇవో భాస్కర్, గైడ్ విజయ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ కు ఘనంగా నివాళులు..



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 110వ జయంతి పురస్కరించుకొని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన అభ్యర్థి నలువాల తిరుపతి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ 1937 సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ లో చేరి 1942 వరకు పూర్తి సమయ ప్రచారక్ గా పని చేశారని 1951 లో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీతో కలిసి భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి పార్టీ ప్రధాన కార్యదర్శిగా తర్వాత అధ్యక్షుడుగా కొనసాగి జనసంఘ్ లో విశిష్ట సేవలు అందించిన గొప్ప జాతీయ వాది అని కొనియాడారు. ఏకాత్మ మానవత వాదం, అంత్యోదయ మూల సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తెచ్చిన గొప్ప మహనీయుడు అని అన్నారు. సమాజంలో దారిద్ర్య రేఖకు ఉన్న చివరి వ్యక్తి అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లని రాజ్యాంగ ఫలాలు, పదవులు అందరికీ దక్కాలని కోరుకున్నారని అన్నారు. జాతీయ వాదాన్ని ప్రజలలో రంగరించి పోయడానికి రాష్ట్రధర్మ, పాంచజన్య, స్వదేశ్ లాంటి వార,పక్ష,మాస పత్రికలను నడిపి తన రచనల ద్వారా భారత జాతిని ఏకం చేస్తూ దేశభక్తిని చాటుకున్నారని అందుకే వారి జయంతిని అంత్యోదయ దివస్ గా భారతీయ జనతా పార్టీ జరుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిండేరు భానుప్రియ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత,మీడియా కన్వీనర్ భూమి రమణ,ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు నాయకులు పిన్దేరు శ్రవణ్ కుమార్,కాశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

# 26న చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

**సోమరాజు రవికుమార్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో ఈనెల 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ వార్డు సభ్యుడు, రజక సంఘం అధ్యక్షుడు సోమరాజు రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు, రజక సంఘం సోదర సోదరీమణులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సోమరాజు రవికుమార్ కోరారు.

# గర్భిణీలు.. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**పాలు, గుడ్లు, పండ్లతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు**

**ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాక్ పాషా బేగం**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :-** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసీడీఎస్ మోత్కూర్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ యాక్ పాషా బేగం సూచించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. గుండాల మండలంలోని బురుజుబాయి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంతో పాటు క్విజ్, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాక్ పాషా బేగం మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందించే అదనపు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గర్భధారణ సమయంలో పోషకాహార లోపం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారంపై అవగాహన పెంచడమే పోషణ మాసం లక్ష్యమని, ప్రతి గర్భిణీ, బాలింత ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు కూడా శ్రద్ధ వహించాలని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు పద్మ, వాసవి, కవిత, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మితో పాటు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**- 'విట్స్' ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు (స్కిల్స్), కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆకట్టుకునే బాడీ లాంగ్వేజ్‌ను పెంపొందించుకున్నప్పుడే నేటి పోటీ ప్రపంచంలో యువత రాణించగలరని శాసనమండలి సభ్యులు, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని 'విట్స్ (ఎ౯యూ) కంప్యూటర్ ఎడ్యుకేషన్ & స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్' అధినేత కొడిరెక్క ఉమాశంకర్ ఆధ్వర్యంలో, 'సమర్థానం ట్రస్టు' ఎన్జీవో మరియు ప్రముఖ ఐటీ సంస్థ 'ఒరాకిల్' సహకారంతో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ... మధ్యతరగతి, గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థులకు అంతర్జాతీయ సంస్థ ఒరాకిల్ గుర్తింపు పొందిన ఐటీ శిక్షణను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని తొలిమెట్టుగా భావించి కెరీర్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. నేడు స్మార్ట్‌ఫోన్ ద్వారా సమస్త విజ్ఞానం వేలికొనలపై అందుబాటులోకి వచ్చింది. టెక్నాలజీని కేవలం కాలక్షేపానికి పరిమితం చేయకుండా, నైపుణ్యాభివృద్ధికి సాధనంగా మలచుకోవాలని సూచించారు. గ్రామీణ, పేదరికం నేపథ్యమున్న విద్యార్థులు ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ వీడి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చి గ్లోబల్ దిగ్గజాలుగా ఎదిగిన సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ లతో పాటు బోస్టన్ ఎంఐటీ (ఎంఐటీ) లో స్పేస్ రీసెర్చ్ వైపు దూసుకెళ్తున్న తెలంగాణ బిడ్డ మాలోతు పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్వయం సమృద్ధి సాధించాలని, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విట్స్ సంస్థ అధినేత కోడిరెక్క ఉమాశంకర్, ట్రైనర్ కల్లేపు అఖిల, సతీష్ మోహన్, ముఖ్య నాయకులు బలుసు మురళీ కృష్ణ, లింగనబోయిన సతీష్, పగడాల నరేందర్, చీకటి రాంబాబు, ఇతర నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండాల అతిథి గృహానికి మోక్షమెప్పుడు?

**ప్రహరీ గోడ, తాగునీటి వసతి కల్పించాలి.. వాచ్‌మెన్‌ను నియమించాలి**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన అతిథి గృహాన్ని వెంటనే పూర్తిస్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా భవనం వినియోగానికి నోచుకోకుండా ఉండటంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ప్రజా సౌకర్యం నిరుపయోగంగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుండాల అతిథి గృహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న అతిథి గృహాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది వినియోగించుకునే విధంగా అవసరమైన సౌకర్యాలను వెంటనే కల్పించాలని కోరారు.

**"సౌకర్యాలు లేక ఇబ్బందులు"**

అతిథి గృహానికి ప్రహరీ గోడ లేకపోవడంతో భద్రత సమస్యగా మారిందని, తాగునీటి వసతి కూడా లేకపోవడంతో వినియోగానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. భవనాన్ని పరిరక్షించేందుకు వాచ్‌మెన్‌ను నియమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడంతో పాటు వాటిని ప్రజాప్రయోజనాలకు అందుబాటులోకి తీసుకురావడం అధికారుల బాధ్యత అని అన్నారు. అతిథి గృహం అందుబాటులో ఉంటే మండలానికి వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రభుత్వ సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. భవనాన్ని నిరుపయోగంగా వదిలేయకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు మరియు మౌలిక వసతుల పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

**"తక్షణమే చర్యలు తీసుకోవాలి"**

ప్రహరీ గోడ నిర్మాణం, తాగునీటి వసతి, విద్యుత్ తదితర అవసరమైన సౌకర్యాలను సమకూర్చడంతో పాటు భవన పరిరక్షణకు వాచ్‌మెన్‌ను నియమించి అతిథి గృహాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే సమస్య పరిష్కారం కోసం మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బత్తిని బిక్షం, ఎండి ఖలీల్, బాలయ్య, సాలమ్మ, పూర్ణచందర్, మల్లయ్య, బిక్షపతి, యాదగిరి, సైదులు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# గురువులకు ఘన సన్మానం.. విద్యకు మరింత గౌరవం!

**గుండాల మండలంలో ఘనంగా గురుపూజోత్సవం -- ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** గుండాల మండలంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల విద్యాధికారి మన్నె అగ్గిరాములు అధ్యక్షతన 2026 సంవత్సరం గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుండాల డిప్యూటీ తహసీల్దార్ ఎన్. నీలిమ, స్థానిక సర్పంచ్ దేవనబోయిన అయిలయ్య, గుండాల కాంప్లెక్స్ హెచ్ఎం జి. చంద్రకళ హాజరై ఉపాధ్యాయులను అభినందించారు.

**"మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం"**

2026 సంవత్సరానికి గుండాల మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఘనంగా సన్మానం చేశారు.

**"మండల ఉత్తమ ఉపాధ్యాయులు":**

- జె. నర్సిరెడ్డి -- జీహెచ్ఎం, జడ్పీహెచ్ఎస్ వాస్తా కొండూర్
- కె. రవి -- ఎస్ఏ తెలుగు, జడ్పీహెచ్ఎస్ గుండాల
- ఎస్. రవి -- ఎస్ఏ సోషల్, జడ్పీహెచ్ఎస్ వాస్తా కొండూర్
- బి. మంజుల -- ఎస్జీటీ, ఎంపీపీఎస్ వెల్మజాల
- బి. ఉషశ్రీ -- ఎస్జీటీ, ఎంపీయూపీఎస్ బండకొత్తపల్లి
- కె. రమేష్ కుమార్ -- పీజీటీ, టీజీఎంఎస్ గుండాల
- బి. శోభారాణి -- సీఆర్టీ, కేజీబీవీ గుండాల

"జిల్లా స్థాయి పురస్కార గ్రహీతలకు ప్రత్యేక సత్కారం"

ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న గుండాల మండలానికి చెందిన ఎ. పద్మజ



(జీహెచ్ఎం), కె. రమేష్ (పీజీటీ), ఈ. సుధాకర్ (ఎస్జీటీ), జి. మల్లేష్ (ఎస్జీటీ)లను కూడా కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.

**"ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల హాజరు"**

కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్షుడు జంపాల రాజు, ప్రధాన కార్యదర్శి గొడుగు బాలరాజు, యూటీఎఫ్ అధ్యక్షుడు పి. వెంకటేష్, లింగయ్య, డీటీఎఫ్ జిల్లా నాయకుడు బి. హన్మంత్, టీపీయూఎస్ నాయకుడు జె. రామకృష్ణ, ఎస్జీటీ నాయకులు ఈ. నరేష్, సునీల్, డీటీయూ నాయకుడు ఈ. సుధాకర్, ఎస్సీ/ఎస్టీ సంఘ నాయకుడు దార శ్రీనివాస్ తో పాటు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, మందుల కృష్ణయ్య, కె. శ్రీనివాస్, వై. శ్రీధర్, ఐతరాజు గిరివర్ధన్, వి. రాఘవేందర్, ఫహీమ్, లక్పతి, రాజేందర్ తదితరులతో పాటు మహిళా ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, రాణి, కవిత, ఝాన్సీరాణి, గంగాభవాని, కౌసల్య, మంజుల, ధరణీకుమారి, ఉష తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో సేవలపై ఆరా

**పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సంరక్షణపై పరిశీలన**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గుండాల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని బీజేపీ నాయకులు గురువారం పరిశీలించారు. మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సంగీత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలను నాయకులు పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం, ఇతర సంక్షేమ సేవలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా వివిధ సేవలను అందిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రొయ్యల సునీత, ఆశా కార్యకర్త ఆవుల సుజాతలను శాలువాలతో సన్మానించారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వెంపటి సురేష్, కోశాధికారి నర్సింగోజు పరమేశ్వరి, జనరల్ సెక్రటరీ ఆవుల సాయి తేజ, నాయకులు సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

# కట్టెల మండీలను, టింబర్ డిపోలను నగరం బయటకు తరలించాలని అఖిల పక్ష పార్టీల ఏకగ్రీవ ఆమోదం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జనావాసాల మధ్య వున్న కట్టెల మండలను, టింబర్ డిపోలను నగరం బయటకు తరలించాలని సి పి ఎం పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మరియు అఖిల పక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది. శుక్రవారం రోజున శ్రీనివాసనగర్ 27 వ డివిజన్ లోని వెంకట సాయి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని పార్టీల ప్రతినిధులు హాజరైనారు. త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత సి.పి.ఐ.యం జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్ జనావాసాల మధ్య వున్న కట్టెల మండీలను, టింబర్ డిపోలను నగరం బయటకు తరలించాలనే తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. సిపిఐయం పార్టీ తరపున బండారు రమేష్ ప్రవేశ పెట్టిన తీర్మానానికి రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైనా అఖిలపక్షాల అన్ని పార్టీలు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయి. మొదటగా సిపిఐయం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ గత 15 రోజులు గా శ్రీనివాస నగర్ ఇండ్ల తొలగింపు కు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఏ ఒక్కరి ఇండ్లు కూల్చుడానికి వీలు లేదని త్రీ టౌన్ పార్టీ చేపట్టిన పోరాటంలో జిల్లా సిపిఐయం పార్టీ దఫాల వారిగా చేసిన పోరాటాల కృషితో రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి స్థానిక నివాసుల ఇండ్లు కూల్చివేయకుండా ఆపుకోగలిగామని ఈ సందర్భంగా అన్నారు. శ్రీనివాస నగర్ కు చెందిన సుమారు 500 కుటుంబాల విషయంలో న్యాయ పోరాటానికైనా మరే ఇతర త్యాగాలకైన సిపిఐయం జిల్లా పార్టీ ఎల్లపుడు సిద్ధంగా వుంటుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన అన్ని రాజకీయ పార్టీల ను ఉద్దేశిస్తూ, సి.పి.ఐ.యం జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్ జనావాసాల మధ్య వున్న కట్టెల మండీలను, టింబర్ డిపోలను నగరం బయటకు తరలించాలనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ మద్దతు తెలపడన్నీ స్వాగతించారు. శ్రీనివాసనగర్ లో ని జనావాస ప్రాంతం నివాసిత ప్రాంతంగా పలు స్కూళ్లతో విస్తరించిందని గతంలో మారుమూలగా ప్రాంతంగా వున్నప్పుడు ఏర్పాటు చేసుకున్న టింబర్ డిపోలు, కట్టెల మండీలు ద్వారా వెలువడుతున్న దమ్ము ధూళి కాలుష్యం నివాసిత ప్రాంత్రాల పై దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. ఇట్టి ధూళి వలన శ్వాసకోస వ్యాధులు, అలర్జీ, క్యాన్సర్ వట్టి వ్యాధులు సోకే అవకాశం వుందన్నారు. చుట్టు అనేక స్కూళ్ళు వుండటం చెన్న పిల్లలు గంటల తరబడి విద్యను అభ్యసిస్తు వుండే తరుణంలో వారు ఈ రకమైన పొల్యుషన్ తోనిండిన గాలిని పీల్చుట కారణంగా బాల్యావస్థలోనే అనేక రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువ అన్నారు. తక్షణమే కాలుష్యానికి కారకమౌతున్న టింబరు డిపోలను కట్టెల మండీలను, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రదేశంలో ఏర్పాట్లు చేసి తరలించి నివాసిత ప్రాంతంగా విస్తరించిన శ్రీనివాస నగర్ వాసులకు శాస్వీత పరిష్కారం చూపించాలన్నారు. స్థానికులకు జారీ చేసిన నోటీసులకు ప్రతిఘటిస్తూ మునిసిపల్ కమీషనర్ మరియు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నూరు. అదే విధంగా న్యాయపరమైన చర్యల్లో భాగంగా అన్ని రాజకీయ పార్టీల కంటే ముందే హైకోర్టులో రిట్ దాఖలు చేసాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా శ్రీనివాస నగర్ లోని ఇండ్లను కూల్చనీయం అని స్థానిక బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. కొంత మంది దుష్టులు తమ స్వలాభాపేక్షతో నిరు పేదల ఇండ్లను ఖాళీ చేసే కుట్ర పన్నారని, అట్టి బాధితుల వెంట సిపిఐయం పార్టీ ఎప్పుడు అండగా వుంటుందన్నారు. ఏదైనా జరగరానిదే జరిగిన పక్షంలో బాధితుల పై కుట్ర పన్నుతున్న టింబర్ డిపోలు, కట్టెల మండేల స్థలాల్లోనే నిరాశ్రయులకు ఇండ్లను వేసి తీరుతారని పరోక్షంగా వారిని హెచ్చరించారు. ప్రజల పక్షపాతిగా చెప్పుకుంటున్న కాంగ్రేస్ ప్రభుత్వం 22లా భూముల క్రమబద్ధీకరణ చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి ప్రకటించిన వెసలుబాటు ను అనుసరించి వారికి అండగా నిలిచి ప్రభుత్వ పరంగా హైకోర్టు సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవ తీర్మానంకు కట్టుబడి టింబరు డిపోలు, కట్టెల మండీలు ప్రభుత్వ చొరవతో వేరే ప్రాంతంకు తరలించేందుకు కృషి చేయాలన్నారు. సి పి ఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసురావు, పార్టీ సీనియర్ నేత పొన్నం వెంకటేశ్వర్లు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుండి మజీ కార్పొరేటర్ దొడ్డా నగేష్ మాట్లాడుతూ స్థానిక శ్రీనివ నగర్ బాధితులకు ఇండ్ల కూల్చివేత జరగకుండా అవసరమైతే జిల్లా అధ్యక్షుల సహకారంతో స్థానిక మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. టింబరు డిపోలు మరియు కట్టెల మండీలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నగరానికి వెలుపల తరలించడానికి కాంగ్రేస్ పార్టీ గా సమస్యపై అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్తామన్నారు. బి.ఆర్. ఎస్ పార్టీ నుండి మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపరావు మాట్లాడుతూ గతంలో బి.ఆర్. ఎస్ ప్రభుత్వ హాయంలో శ్రీనివాస నగర్ ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇప్పించుటకు కృషి చేసిందని, ఇప్పుడున్న సమస్య విషయంలో కూడా పార్టీ అండగా వుంటుందన్నారు. సి.పి.ఐ.యం.ఎల్ పార్టీ నుండి శోభారాణి మాట్లాడుతూ పేదల పక్షాన ఎప్పుడు ఎర్రజెండా పార్టీలు పోరాడుతూనే వుంటాయన్నారు. అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ బి.ఆర్. ఎస్. పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానానికి ఆమోదించి మద్దతు పలకటం అభినంద నీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనివాసురావు, సైదులు, బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, న్యూ డెమోక్రసీ నాయకులు, దూదేకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, పలు సామాజిక వేత్తలు, పర్యావరణ వేత్తలు, వ్యాపార వేత్తలు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

